క్లుప్తంగా

స్కంధ షష్టి పూజలు



వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి

సదుం: స్కంధ షష్టి పురస్కరించుకుని స్థానిక వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించి విశేష అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆటవస్తువులు విరాళం

పుంగనూరు: పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనాథ్ డిగ్రీ కళాశాలకు ఆటవస్తువులు విరాళంగా ఇచ్చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని తరచూ ఆటలు ఆడాలన్నారు.

ఘన జీవామృతంతో పంటల సాగు ఉత్తమం



ఘన జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్

రొంపిచెర్ల: పంటల సాగులో ఘన జీవామృతం వినియోగిస్తే నాణ్యతతో కూడిన అధిక దిగుబడులు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం రిసోర్స్ పర్సన్ రమేష్ అన్నారు. సోమవారం మండల సమాఖ్య కార్యలయంలోఎదుట వీఓ, ఓబీలకు అవగాహన కల్పించారు. వంద కిలోల ఆవు పేడ, గో పంచితం, రెండు కిలోల బెల్లం, పప్పు దినుసుల పిండి రెండు కిలోలు, కొంత మట్టిని కలిపి ఘన జీవామృతంగా తయారు చేయాలన్నారు. మిశ్రమాన్ని నీడలో 7 రోజుల పాటు ఎండ బెట్టాలన్నారు. గోనె సంచులలో 6 నెలల వరకు నిల్వ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బ్రహ్మనందరెడ్డి, సీసీలు వెంకటనారాయణరావు, రమణా రెడ్డి, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది అనంతలక్ష్మి, విమల, నాగేశ్వరి, కోమల తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ల కన్సల్టేటివ్ కమిటీలు ఏర్పాటు

శాంతిపురం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని మూడు రైల్వే స్టేషన్లకు సలహా కమిటీలను నియమిస్తూ రైల్వే శాఖ ప్లానింగ్ మేనేజర్ (డీపీఎం) ఉత్తర్వులను విడుదల చేశారు. గుడుపల్లె స్టేషన్‌కు టి.రామచంద్రుడు, సి.మోహన్ బాబు, విజి కాశీనాథ్, ఏఎస్ గజేంద్ర, కుప్పం స్టేషన్‌కు జి.శివశంకర్, జి.వడివేలు, వి.సీతారాఘవులనాయుడు, వి.రాజప్ప, మల్లానూరుకు ఎం.ఎస్. బేత్రాయన్, సి.మునిత్నం, మంజునాథ్, జయరాం, శక్తివేలును కమిటీలో ఉంటారు. ఆయా స్టేషన్లలో ప్రయాణికులకు మెరుగైన వసతుల కల్పనపై కమిటీ సభ్యులు తమ సూచనలను అధికారులకు ఇస్తారు.


సత్తా చాటిన గుత్తార్లపల్లె విద్యార్థులు



ప్రతిభ కనబరచిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

కుప్పం: జాతీయ స్థాయిలో నిర్వహించిన రంగోత్సవ్ వేడుకల్లో తమ స్కూలు విద్యార్థులు సత్తా చాటారని గుత్తార్లపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. సోమవారం రంగోత్సవ్ వేడుకల్లో ప్రతిభ కనబరచిన 10 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నారాయణ శెట్టి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

సోమల: జగనన్న శాశ్వత భూ హక్కు–భూరక్ష పథకంలో భాగంగా రీ సర్వే చేయడానికి మండలంలోని నెల్లమంద సచివాలయంలో సోమవారం తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి గ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం నుంచి గ్రామ సరిహద్దు, ప్రభుత్వ భూములను, ఆ తర్వాత రైతుల భూములను రీ సర్వే చేస్తామన్నారు. రీ సర్వే డీటీ రామ్మూర్తి, సర్పంచ్ చంద్రకళ, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోటీలు నిర్వహిస్తే చర్యలు

రామకుప్పం: మండలంలో ఎద్దుల పరుగు పందేలు, మైలారు పండుగ నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ శివకుమార్ హెచ్చరించారు. ఆయన విలేకరులతో మాట్లాడారు.

కుప్పం : వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని వింటున్న చైర్మన్ తదితరులు, సదుం: సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు





‘ఆరోగ్యశ్రీ’తో ఆరోగ్యాంధ్రప్రదేశ్

- పరిమితి రూ.25లక్షలకు పెంపుపై హర్షం
- పేదల ఆరోగ్యానికి సంపూర్ణ భరోసా

కుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలకు పెంచడంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై ఉందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను సచివాలయ సిబ్బందితో కలసి ఆయన వీక్షించారు. ప్రజలకు ఖరీదైన వైద్యం కూడా అందుబాటులోకి తెచ్చి ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని సీఎం పెంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, గణపతి,నాగరాజ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఎంపీపీ యువరాజ్, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, తహసీల్దార్ చిట్టిబాబు, ఓగు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేష్ నాయక్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలగురునాథ్, కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు వీక్షించారు.

సదుంలో..

సదుం: గత టీడీపీ ప్రభుత్వం కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఆరోగ్యశ్రీ పథకం రూపేణా మెరుగైన వైద్యసేవలు అందుతున్నట్టు ఎంపీపీ ఎల్లప్ప అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా టీవీలో వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, సీహెచ్‌సీ మెడికలాఫీసర్ డాక్టరు పుష్పకుమారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, డాక్టర్ చరణ్, ఏపీఓ శివశంకర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతూ సీఎం చేసిన ప్రసంగాన్ని, కార్డుల పంపిణీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు వీక్షించారు. పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి మాట్లాడారు. వైస్ చైర్మన్లు గుల్జార్, రవి, కౌన్సిలర్ మండీ సుధా తదితరులు పాల్గొన్నారు.



సోమలలో..

సోమల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన ఆరోగ్యశ్రీ పరిమితి పెంచుతూ చేసిన చేసిన ప్రసంగాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులతో కలిసి వీక్షించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్లు మోహన్, నాగేశ్వరరావు, ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, వైద్యాధికారులు విజయలక్ష్మి, బాలాజి, సీహెచ్‌ఓ అమరనాథ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచడంతో లబ్ధిదారులకు వైద్యానికి ఏమాత్రం భారం ఉండదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, జీవలత తదితరులు పాల్గొన్నారు.







సోమల: ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వి.కోటలో.., రొంపిచెర్ల : ఎంపీడీవో కార్యాలయంలో..

కుప్పంను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: కుప్పం నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం మండలంలో ఎంకె నూరు నుంచి ఇంద్రానగర్ వరకు ఉన్న 2 కిలోమీటర్లు దూరం వేసిన తారురోడ్డును ప్రారంభించి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడిగిన వెంటనే కుప్పం అభివృద్ధికి అన్నీ నిధులతో సహా అన్నీ మంజూరు చేస్తున్నారని, దీంతో సమస్యలను ప్రాధాన్యత వారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలా రూపాయి పని చేసి పది రూపాయల ప్రచారం చేసుకునే నైజం తమకు లేదన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయతో అభివృద్ధి పనులు చేశామని, రోడ్డు లేని గ్రామానికి రోడ్డు, నీటి వసతి లేని గ్రామాలకు తాగునీటి వసతి కల్పిస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గమైనా అభివృద్ధి పరంగా అన్నీ చేస్తున్న జగనన్నకు రాబోవు ఎన్నికల్లోనూ పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సాయం

రామకుప్పం: మండలంలోని మణీంద్రం గ్రామా నికి చెందిన రంగప్ప, నారాయణపురం తండాకు చెందిన గోపాల్‌నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు చంద్రమోహన్ రెడ్డి, చక్రి నాయక్ చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందజేశారు. మృతుల కుటుంబాలను పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు శివప్రకాష్, సుబ్రమణ్యం, మంజునాథ్, దేవరాజుల రెడ్డి, లోకేష్ నాయక్, సౌందర్ నాయక్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అండగా ఉంటాం



మహిళలకు చీరలు ఇస్తున్న ఎమ్మెల్సీ సతీమణి

కుప్పం రూరల్: తన భర్తను కుప్పంలో ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ అన్నారు. సోమవారం ఆమె కుప్పం మండలంలోని దాసేగానూరు, గుట్టపల్లెకాలనీ, బొగ్గుపల్లె, బైరప్పకొటాలు, బలమందకొటాలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మాట్లాడారు. మహిళలకు పసుపు, కుంకుమ, చీర ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. 35 ఏళ్లుగా చంద్రబాబును కుప్పం ప్రజలు గెలిపించినా, ఆయన సీఎంగా పనిచేసినా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఉంటూ కుప్పం ప్రజలకు ముఖం చాటేశారన్నారు. చుట్టపు చూపుగా ఎప్పుడో రావడం తప్పితే ప్రజల బాగోగులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. తాము ఎన్నికల్లో ఓడిపోయినా తమ కుటుంబం ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తోందన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలకు రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. తన భర్త భరత్‌ను గెలిపిస్తే కుప్పంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మురుగేష్, నాగేష్, స్థానికులు పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం

రొంపిచెర్ల: ఉపాధ్యాయురాలు బదురున్నీసా సేవలు శ్లాఘనీయమని తిరుపతి డీవైఈఓ ఆనంద రెడ్డి అన్నా రు. స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ బదురున్నీసా రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న నేపథ్యంలో సోమవారం ఆమెను స్కూలులో పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించా రు. ముఖ్యఅతిథిగా డీవైఈఓ హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యాభివృద్ధి చెందడంలో బదురున్నీసా ఉత్తమ సేవలు అందించారని, దీనికి దీనికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి అవార్డును ప్రదానం చేసిందన్నారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ, అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ఎంపీటీసీ సిరాజున్నీసా, ఉపాధ్యాయులు అక్బర్‌బాషా, గంగాధరయ్య, శ్రీనివాసులు, నసీమా, ఆసీఫా, ఫయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత బదురున్నీసాను సన్మానిస్తున్న డీవైఈఓ ఆనందరెడ్డి

బనకందొడ్డిలో ‘ఫ్యామిలీ డాక్టర్’



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

పెద్దపంజాణి: మండలంలోని బట్టందొడ్డి పంచాయతీ బనకందొడ్డి గ్రామంలో పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మౌనిక సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 74 మంది రోగులకు బీపీ, షుగర్, టైఫాయిడ్, మలేరియా తదితర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే, గర్భిణులనూ పరీక్షించారు. మధ్యాహ్నం స్థానిక ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం, జలుబు, దగ్గు ఉన్నవారికి మందులు అందజేశారు. ఆ తర్వాత గ్రామంలో మంచానికే పరిమితమైన వారి ఇళ్లకు వెళ్లి వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ అరుణ, ఏఎన్‌ఎం వసంతకుమారి, ఆశా వర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

పలమనేరు: పట్టణంలోని పల్లెవీధి, మండలంలోని కాప్పల్లె, గంగవరం మండలంలోని మన్నార్‌నాయనిపల్లెకుకు చెందిన 150మంది గోవింద మాల భక్తులు సోమవారం కాలినడకన తిరుమలకు బయలుదేరారు. గోవిందనామస్మరణ, పండరిభజన చేస్తూ ప్రయాణాన్ని సాగించారు. మూడు రోజుల్లో కొండకు చేరుకుని స్వామివారిని దర్శించుకోనున్నట్టు చెప్పారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి



పుంగనూరులో బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా తదితరులు

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని ప్రజలు నినాదాల హోరెత్తించారు. సోమవారం మున్సిపాలిటీ 16వ సచివాలయంలో చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. శాంతినగర్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లతో వార్డులో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. 40 ఏళ్లలో లేని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసిన ఘనత మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదేనన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్, కౌన్సిలర్లు మమత, జయభారతి, భారతి, సాజిదాబేగం, పార్టీ నాయకులు జయకృష్ణ, లక్ష్మణరాజు, మురళి, అస్లాం మురాధి, జావీద్, సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులు–చేర్పులు పరిశీలించండి

- జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

సోమల: ఓటర్ల జాబితాలో మార్పులు–చేర్పులు, తొలగింపులకు సంబంధించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని పుంగనూరు ఈఆర్వో, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ, బీఎల్‌ఓకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. తప్పిదాలు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఆనంద్, అనూష, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

సోమలలో ‘డ్రంక్ అండ్ డ్రైవ్’



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ

సోమల: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ వెంకట నరసింహులు హెచ్చరించారు. సోమవారం రాత్రి బస్టాండు కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగిన ఆరగురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ల మధు, బాల తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్న భోజనం’పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శ్రీనివాసులు

గుడుపల్లె: అంగన్‌వాడీ కేంద్రాలలో ఇకనుంచీ మధ్యాహ్న భోజనాన్ని వైఎస్‌ఆర్‌కేపీ సభ్యులు చేయాలని ఏపీఎం శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం స్థానికి శ్రీశక్తి భవనంలో మండలంలోని గ్రామ సమైఖ్య సభ్యులకు మధ్యాహ్న భోజనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లు విధులకు హాజరు కాకుండా సమ్మె చేస్తున్న నేపథ్యంలో కేంద్రాల్లోని పిల్లలు ఆకలికేకలతో ఉండరాదన్నారు. ఆయా కేంద్రాలలో గ్రామ సమైఖ్య లీడర్లు పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టడంతోపాటు వారికి పౌష్టికాహారాన్ని సకాలంలో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, సీసీలు వెంకటాచలపతి, కాంతారావు, మోహన్, సంఘమిత్రలు, గ్రామ సమైఖ్య లీడర్లు పాల్గొన్నారు.

పెద్దగొల్లపల్లె వాసుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పెద్దగొల్లపల్లె గ్రామస్తులు

- ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించాలని డిమాండ్

గుడుపల్లె: అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వం భూమిని గుడివంక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయానికి అప్పగించాలని పెద్దగొల్లపల్లె గ్రామస్తులు డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఆలయానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్దగొల్లపల్లె రెవెన్యూలో సర్వే నంబరు 1లో సుమారు 3.56 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. చిన్నగొల్లపల్లెకు చెందిన ఆనంద్ అనే వ్యక్తి ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడి బోర్లు వేస్తుండడంతో ఆగ్రహించిన గ్రామస్తులు బోరు పనులను అడ్డుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో తహసీల్దార్ గురప్ప స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను నివేదించి, మంగళవారం సర్వే చేయించి ఆక్రమణ భూమికి విముక్తి కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకు తెరపడింది.

ఇన్నోవా, బైక్ ఢీ : ముగ్గురికి గాయాలు

పుంగనూరు: ఇన్నోవా కారు, ద్విచక్రవాహనం ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం సాయంత్రం పట్టణ సమీపంలో బైపాస్ రోడ్డులోని లక్కుంట మలుపు వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం..మేలుపట్లకు చెందిన కొండప్ప(20), ప్రభాకర్ (30), ఆనంద (24) కలిసి బైక్‌పై లక్కుంట మలుపులో నుంచి బైపాస్ రోడ్డులోనికి రావడం, అదే సమయంలో ఇన్నోవా కారు రావడంతో పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కొండప్ప, ప్రభాకర్‌కు కుడికాలు విరిగింది. ఆనందకు తలకు తీవ్రగాయాలయ్యాయి. 108లో వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆనందను మెరుగైన వైద్యం కోసం కోలారు ఆసుపత్రికి, కొండప్ప, ప్రభాకర్‌ను మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొండప్పను తరలిస్తున్న 108 సిబ్బంది

విద్యకు పెద్దపీట వేసిన జగనన్న





గంటావూరులో ఉర్దూ ఉన్నత పాఠశాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

- ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్

పలమనేరు: పిల్లల చదువుకు పేదరికం అడ్డు కారాదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న నాడు–నేడు పథకం కింద విద్యకు పెద్దపీట వేశారని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అన్నారు. స్థానిక గంటావూరు ఇందిరమ్మకాలనీలో ప్రాథమిక ఉర్దూ పాఠశాలను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలగా మార్చడంతో సోమవారం ప్రారంభోత్సవం కార్యక్రమం పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జాఫర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఉర్దూ ఉన్నత పాఠశాలను రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా మాట్లాడుతూ, పిల్లలకు మనం కల్పించే పెద్ద ఆస్తి చదువేనన్నారు. పట్టణానికి చెందిన శ్రీపురం సీతారామయ్య బడికి రూ.10వేల విలువైన క్రీడాసామగ్రి, ఇతరత్రా వాటిని వితరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గుల్జార్ రహీంఖాన్, రవి, ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం, ఆప్టా నాయకులు మునాఫ్, రూటా నాయకులు మునీర్, కలందర్, సాలేహ, ఉపాధ్యాయులు బృందం, ఎంఆర్‌సీ సిబ్బంది, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

‘స్పందన’ సమస్యలపై అలసత్వం వద్దు

పలమనేరు: స్పందనలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు ఆలస్యంగా చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పట్టణంలోని కొన్ని వీధుల్లో సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఆమె దృష్టికొచ్చాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, వైస్ చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.